ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 20.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2032 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 200 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేసేందుకు భారత, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు అంగీకరించాయి.
2. బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ సిన్హా పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
3. 2025లో మన దేశం నుంచి 47 బిలియన్ డాలర్ల మేరకు రికార్డు స్థాయిలో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు జరిగాయి.
4. డబ్ల్యూపీఎల్ క్రికెట్‌లో ఈరోజు జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్లు వడోదరలో తలపడుతాయి.

-----------------------------------

**BJP-NITIN NABIN**

బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పార్టీ జాతీయ రిటర్నింగ్ అధికారి డా. కె. లక్ష్మణ్ న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నితిన్ నబీన్‌ను పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమించినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా నితిన్ గడ్కరీ నితిన్ నబీన్‌ను సత్కరించారు. నితిన్ నబీన్ కొద్దిసేపట్లోనే బీజేపీ నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ....

**S/B – JP NADDA**

**NSD**

-----------------------------

**MEA BRIEFING-PM UAE**

2032 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 200 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడానికి భారతదేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అంగీకరించాయి. నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ల మధ్య ప్రతినిధి స్థాయి చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో రక్షణ, అంతరిక్షం, ఇంధనం, ఆహార భద్రత రంగాలలో భారత్–యూఏఈ మధ్య పలు ఒప్పందాలు కూడా కుదిరాయి. సమావేశం గురించి మీడియాకు వివరిస్తూ.. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యంపై ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని పూర్తిచేయడానికి అవగాహన పత్రం పై సంతకాలు జరిగాయని తెలిపారు. అంతరిక్ష మౌలిక సదుపాయాల అభివృద్ధి, వాణిజ్యీకరణపై సంయుక్త కార్యక్రమాలకు సంబంధించిన పత్రం పై కూడా సంతకాలు జరిగాయని ఆయన చెప్పారు.

**S/B - MISRI**

భారత్‌కు చెందిన హెచ్‌పీసీఎల్ (HPCL) యూఏఈకి చెందిన ADNOC Gas మధ్య అమ్మకాలు–కొనుగోలు ఒప్పందం కుదిరిందని మిస్రీ పేర్కొన్నారు. అలాగే భారత్‌లో సూపర్‌కంప్యూటింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి కూడా ఇరు దేశాలు అంగీకరించాయని తెలిపారు. అబుదాబీలో 'హౌస్ ఆఫ్ ఇండియా' ఏర్పాటు చేస్తారని, భారతీయ కళలు, వారసత్వం పురావస్తు సంగ్రహాలయంతో పాటు ఇతర సాంస్కృతిక అంశాలతో కూడిన ఒక సాంస్కృతిక కేంద్రంగా ఉండనుందని విదేశాంగ కార్యదర్శి చెప్పారు.

**NSD**

-----------------------------

**Ashwini Vaishnaw**

2025లో మన దేశం నుంచి 47 బిలియన్ డాలర్ల మేరకు రికార్డు స్థాయిలో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు జరిగాయి. ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా పోస్టులో ఈ విషయం తెలియచేస్తూ ఇందులో సుమారు 30 బిలియన్ డాలర్లు ఉత్పత్తి-ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) ద్వారా జరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల నుంచే వచ్చాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ ప్రస్తుతం దేశంలో మూడవ అతి పెద్ద ఎగుమతి రంగంగా నిలిచిందని

ఆయన చెప్పారు. 2015తో పోలిస్తే ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. ఈ వృద్ధితో మహిళల భాగస్వామ్యంతో పాటు సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు అవకాశాలు లభించాయని, యువతకు దీర్ఘకాలిక నైపుణ్యాభివృద్ధి అవకాశాలతో పాటు 25 లక్షల కొత్త ఉద్యోగాలు కూడా సృష్టించబడినట్లు ఆయన తెలిపారు.

**NSD**

------------------------------

**REV. TN-GOVERNOR**

తమిళనాడు శాసనసభలో తాను చేయవలసిన ప్రసంగంలో భాగంగా డీఎంకే ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగ పాఠాన్ని చదివేందుకు గవర్నర్ ఆర్.ఎన్. రవి ఈ రోజు నిరాకరించారు. ఆ ప్రసంగ పాఠంలో అనేక అసత్యాలు తప్పుదోవ పట్టించే అంశాలు ఉన్నాయని అంటూ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. లోక్ భవన్ ఈ విషయంపై సవివరమైన స్పష్టీకరణను విడుదల చేసింది. అందులో గవర్నర్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, ఆయన మైక్‌ను పదేపదే ఆపివేయడంతో పాటు సభలో తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అనుమతించలేదని పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలకు పైగా భారీ పెట్టుబడులు ఆకర్షించిందన్న వాదన వాస్తవానికి దూరమైందని లోక్ భవన్ స్పష్టం చేసింది. 234 మంది సభ్యులున్న శాసనసభలో ప్రసంగం చేయకుండా గవర్నర్ రవి బయటకు వెళ్లిన కొద్ది నిమిషాల్లోనే, ఆయన ప్రసంగాన్ని చదవకపోవడానికి గల కారణాలను వివరిస్తూ లోక్ భవన్ 13 అంశాలతో కూడిన వివరణాత్మక ప్రకటనను విడుదల చేసింది. అందులో, ఆ ప్రసంగంలో ఆధారాలు లేని అనేక వాదనలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు ఉన్నాయని, ప్రజలను వేధిస్తున్న పలు కీలక సమస్యలను పూర్తిగా విస్మరించారని పేర్కొంది.

**NSD**

------------------------------

**SC - AIR FARE**

విమాన ఛార్జీల్లో అనూహ్యమైన హెచ్చుతగ్గుల విషయంలో తాము జోక్యం చేసుకుంటామని సుప్రీంకోర్టు తెలిపింది. పండుగల సమయంలో విమాన టికెట్ల ధరలు అధికంగా పెరగడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. ప్రజాహిత పిటిషన్ పై ఇందుకు సంబంధించి విచారణ జరిపిన

న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం, ఎయిర్‌లైన్స్ విమాన ఛార్జీలను అధికంగా పెంచడాన్ని "దోపిడీ"గా అభివర్ణించింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) తమ జవాబులు దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ సంస్థలు విధించే విమాన ఛార్జీల అనుబంధ రుసుముల్లో అనూహ్యమైన మార్పులను నియంత్రించేందుకు నియంత్రణ మార్గదర్శకాలు రూపొందించాలని కోరుతూ ప్రజాహిత పిటిషన్ దాఖలు చేశారు. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ అనిల్ కౌశిక్ సమాధానం దాఖలు చేసేందుకు గడువు కోరడంతో, ఫిబ్రవరి 23కి తదుపరి విచారణ కోసం సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

**NSD**

-----------------------------

**WORLD ECONOMIC FORUM**

నిన్న ప్రారంభమైన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు తొలి రోజునే మహారాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో 14.5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి అవగాహన ఒప్పందాలను (ఎంఓయూలు) కుదుర్చుకుంది. ఈ ఒక్కరోజు పెట్టుబడుల మొత్తం, 2025 డావోస్ సదస్సు మొత్తం కాలంలో రాష్ట్రం సాధించిన పెట్టుబడులకు దాదాపు సమానంగా ఉంది. 19 ఎంఓయూల ద్వారా వివిధ రంగాల్లో 15 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**NSD**

-----------------------------

**Chhattisgarh**

ఛత్తీస్‌గఢ్‌లోని గరిబాండ్ జిల్లాలో నిన్న ఆరుగురు మహిళా కేడర్లతో సహా మొత్తం తొమ్మిది మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిపై మొత్తం 48 లక్షల రూపాయల బహుమతి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మావోయిస్టులు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అమ్రేశ్ మిశ్రా సమక్షంలో లొంగిపోయారు.

**NSD**

-----------------------------

**SPAIN TRAIN COLLISION**

స్పెయిన్‌లో దక్షిణ ప్రాంతంలో రెండు హైస్పీడ్ రైళ్ల ఢీకొన్న ఘటన ప్రమాదంలో కనీసం 40 మంది మృతి చెందగా, మరెందరో గాయపడ్డారు. అడాముజ్ పట్టణం సమీపంలో ఒక హైస్పీడ్ రైలు పట్టాలు తప్పి పక్కనే ఉన్న మరో ట్రాక్‌పై పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు రైలు నెట్‌వర్క్ నిర్వాహకులు తెలియజేశారు. ఎదురు నుంచి వస్తున్న రెండో రైలు డీకొట్టి పట్టాలు తప్పిందని కనీసం 73 మంది ఈ సంఘటనలో గాయపడ్డారని అధికారులు చెప్పారు. బోగీల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి.

**NSD**

------------------------------

**IMD – WEATHER**

పంజాబ్‌లో రేపటివరకు ఉదయం రాత్రి వేళల్లో కొన్ని ప్రాంతాల్లో దట్టమైన నుంచి అత్యంత దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగే అవకాశముందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అలాగే ఈ రోజు బీహార్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ పంజాబ్‌లలో కొన్ని ప్రాంతాల్లో పొగమంచు పరిస్థితులు ఉంటాయని తెలిపింది.

**NSD**

------------------------------

**KHELO INDIA**

ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2026 తొలి దశ ఈరోజు లడఖ్‌లోని లేహ్‌లో ప్రారంభమవుతోంది. ఈ పోటీల్లో కోచ్‌లు సాంకేతిక అధికారులు సహా వెయ్యికి పైగా పురుష, మహిళా క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా ఒలింపిక్ క్రీడ అయిన ఫిగర్ స్కేటింగ్‌ను పరిచయం చేయడం విశేషం.

**NSD**

------------------------------

**WPL - CRICKET**

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) క్రికెట్‌లో, వడోదర లో నిన్న జరిగన మ్యా లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 61 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది.

ఈరోజు జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ముంబై ఇండియన్స్ వడోదరలోనే తలపడనున్నాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-----------------------------

India and United Arab Emirates (UAE) have agreed to double bilateral trade to two hundred billion dollars by 2032. The decision was taken during the delegation level talks between Prime Minister Narendra Modi and President of the United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan in New Delhi yesterday.

Briefing the media about the meeting, Foreign Secretary Vikram Misri said, the two leaders have condemned terrorism in all its forms and manifestations, including cross-border terrorism. The Foreign Secretary said, both leaders emphasised that no country should provide safe haven to those who finance, plan, support or commit terrorist acts.

**[S/B-MEA CROSS BORDER TERRORISM -25 SECS]**

**BS DP-I 20-01-2026**

**BJP-NITIN NABIN (EARLY)**

BJP working President Nitin Nabin has been elected as the new President of the Party. Party's National Returning Officer, Dr. K. Laxman today announced Mr Nabin's appointment as the party new president at the BJP headquarters in New Delhi. Mr Nabin was felicitated by Prime Minister Narendra Modi and Union Ministers Amit Shah, Rajnath Singh, JP Nadda and Nitin Gadkari. Mr Nabin will take oath as the new President of BJP in a short while.

**BHANU/1152**

**<><><><>**

India has achieved a record electronics exports of 47 billion dollar in 2025. In a social media post, Electronics and IT Minister Ashwini Vaishnaw informed that around 30 billion dollar came from the production -linked incentive driven smartphone exports. He said that electronics is the third

largest export item of the country. The Minister further said that electronic exports has increased 11 times since 2015. He added that 25 lakh new jobs were also created with strong women participation, opportunities for MSMEs and long-term skilling of the youth.

**<><><><>**

**BS** **DP-I** **20.01.2026**

**REV. TN-GOVERNOR**

Tamil Nadu Governor RN Ravi today declined to read out the DMK government prepared text as part of his customary address in the state Assembly due to inaccuracies in it. Lok Bhavan issued a detailed clarification, asserting that the Governor was denied an opportunity to speak. It was stated that Governor was declined to read the address after his microphone was repeatedly switched off and he was not permitted to place his views before the House.

The Lok Bhavan said, the Tamil Nadu government claim that the state attracted huge investments to the tune of over 12 lakh crore rupees is far from the truth. Minutes after Ravi walked out of the 234-member House without delivering his address, the Lok Bhavan issued a 13-point explainer on why Ravi declined to read out the address. The Lok Bhavan said, the speech contained numerous unsubstantiated claims and misleading statements, and several crucial issues troubling the people were ignored.

Governor walked out citing the reason that the National Anthem was not played. Tamil Nadu Chief Minister MK Stalin said that the Governor's action amounted to dishonouring an elected Government and termed it unconstitutional. The Speaker of the Assembly M Appavu started reading the translation of the Governor's speech. Opposition members AIADMK, BJP and Anbumani's faction of the PMK immediately stood to their feet and demanded that the Assembly should discuss the law and order situation in the Tamil Nadu.

**Bhupendra/Joy/Chennai/MAIL/1155 HRS**

**<><><>**

In Chhattisgarh, nine Maoists, including six women cadres, surrendered

before police in Gariaband district yesterday. They carried a total reward of 48 lakh rupees. These Maoists surrendered before Inspector General of Police Amresh Mishra.

**<><><>**

India Meteorological Department, IMD has forecast dense to very dense fog conditions to prevail in morning and night hours in isolated pockets over Punjab till tomorrow. The weather agency also predicted dense Fog condition at isolated places over Bihar, Haryana, Chandigarh Delhi and Punjab today.

**<><><>**

The first leg of Khelo India Winter Games 2026 will begin today in Leh, Ladakh. More than one thousand men and women athletes, including coaches and technical officials will participate in this edition. The new attraction of this year is the introduction of figure skating which is an olympic event.

**<><><>**

In Women's Premier League Cricket, Royal Challengers Bengaluru defeated Gujarat Giants by 61 runs in Vadodara. Put to bat first, Royal Challengers Bengaluru scored 178 runs for six in the stipulated 20 overs.

Chasing a target of 179 runs, Gujarat Giants manage to score only 117 for 8 in 20 overs.

In today's fixture, Delhi Capitals will lock horns with Mumbai Indians at the BCA Stadium, Kotambi, Vadodara. The match will start at 7.30 pm.